ప్రయాణికుల దాహార్తి తీర్చడానికే చలివేంద్రం

మిరుదొడ్డి, మార్చి 27: వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి చలి వేంద్రం దోహదపడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. నైపుణ్య ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అను మినరల్ వాటర్ సహకారంలో గురువారం మిరుదొడ్డి టౌన్‌లో చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సమాజ సేవ చేయడానికి గ్రామాల్లోని యువత ముందు వరుసలో ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బాల్‌రాజు, బాల్‌నర్సయ్య,

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తోట కమలాకర్‌రెడ్డి

మాజీ ఎంపీటీసీ బైరయ్య, బీఆర్ఎస్ నాయకులు మొగుళ్ల ఐలయ్య, మల్లయ్య, కిష్టయ్య, రమేశ్, సాయి కుమార్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 27: పదేండ్ల కేసీఆర్‌పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం మద్దూరు మండలం గాగిళ్లాపూర్‌లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేసిన రూ. 4లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె ప్రగతితో పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్

చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణీచంద్రమౌళి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మహేశ్, బీఆర్ఎస్ నాయకులు ఉమామహేశ్వర్, మల్లేశం, బాలరాజు, సత్యనారాయణ, నారదాస్, అశోక్, బాలనర్సయ్య, బాలయ్య, రాములు, కిష్టయ్య, పుప్పాల రవి, మహేశ్ పాల్గొన్నారు.

బదిలీలు, ఉద్యోగోన్నతులు సర్వసాధారణం

జగదేవపూర్, మార్చి 27: ప్రతి ఉద్యోగికి జీవితంలో ఉద్యోగోన్నతులు, బదిలీలు సర్వసాధారణమని బదిలీపై ములుగు మండలానికి వెళ్లిన ఎంఈవో ఉదయభాస్కర్‌రెడ్డి, ఉద్యోగోన్నతిపై జగదేవపూర్‌కు వచ్చిన మండల విద్యాధికారి మాధవరెడ్డి అన్నారు. మండల కార్యాలయంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల ఆధ్వర్యంలో జగదేవపూర్, ములుగు ఎంఈవో లను సన్మానించారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు సైదులు, కనకయ్య, ఆయా సంఘాల నాయకులు వెంకట్‌రామిరెడ్డి, శంకర్, వెంకటేశ్వర్లు, సీఆర్పీ సంఘం మండల అధ్యక్షుడు దయానంద్, ఎంఐఎస్ గోవర్ధన్, సీసీవో నర్సింహులు, రమణ, కనకయ్య, అరుంధతి, ఐఈఆర్పీలు కరుణాకర్, బాలయ్య, పీటీఐలు రమాదేవి, నరేశ్, కవిత, అశోక్ పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం

సిద్దిపేటటౌన్, మార్చి 27: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తామని సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ రఘు అన్నారు. నూతన డీఎంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గురువారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆర్టీసీ భద్రాది రాముల వారి తలంబ్రాలను హోండెలివరీ చేస్తుందన్నారు. భద్రాది రామయ్య కల్యాణ తలంబ్రాల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం వేసవి దృష్ట్యా సిద్దిపేట ఆర్టీసీ

భద్రాది తలంబ్రాల గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న డిపో మేనేజర్ రఘు

డిపోలో కార్మికుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

డబ్బులు కాజేసిన సైబర్ మోసగాడు

బాధితుడు వినోద్

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 27: సైబర్ మోసగాడు వలస కూలీ డబ్బులు కాజేసిన సంఘటన మద్దూరు మండలం నర్సాయపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కుమార్ అనే మేస్త్రీ వద్ద మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నలుగురు కూలీలు పని చేస్తున్నారు. నలుగురు కూలీల్లో ఒకరైన వినోద్‌కు గురువారం ఉదయం 9685695940 ఫోన్ నెంబర్‌తో ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి తాను పోలీస్‌ను మాట్లాడుతున్నానని, నీ పైన కేసు నమోదైనట్లు తెలిపారు. కేసును తీసివేయాలంటే వెంటనే ఈ నెంబర్‌కు రూ. 50వేలు పంపాలని బెదిరించాడు. దీంతో భయాందోళనకు గురైన వినోద్ తన ఫోన్‌లో నుంచి పేటీఎం ద్వారా రూ. 26వేలు పంపించాడు. ఈ విషయాన్ని తన స్నేహితులకు తెలుపగా వారు సదరు నెంబర్‌కు కాల్ చేయడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

గజ్వేల్, మార్చి 27: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని రిమ్మనగూడ రాజీవ్ రహదారిపై చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బొప్ప బాల్‌నర్సు, రాజవ్వ దంపతులు గురువారం మధ్యాహ్నం గజ్వేల్ మండలం దాతర్‌పల్లికి బైక్‌పై వెళ్తుండగా రిమ్మనగూడ రాజీవ్ రహదారిపై రోడ్డు దాటుతున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో రాజవ్వ(56)కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. బాల్‌నర్సుకు గాయాలుకావడంతో అతడిని గజ్వేల్ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

రాయపోల్, మార్చి 27: అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన రాయపోల్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మహ్మద్ షాదుల్లా (33) గ్రామంలో పలు వ్యాపారాలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొన్ని రోజుల క్రితం ఇంటి నిర్మాణం కోసం ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో రూ.7లక్షలు అప్పు తీసుకున్నాడు. వాయిదా పద్ధతిలో (నెలకు రూ.18వేలు) చెల్లించాల్సి ఉంది. వ్యాపారాలు నడవకపోవడంతో నెలనెలా అప్పు కట్టడం అతడికి ఇబ్బందిగా మారింది. దీంతో అప్పు తీర్చే మార్గంలేక మనస్తాపానికి గురై మంగళవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకూ ఇంటికి తిరిగి రాకపోవడంతో అతడి భార్య షాదుల్లాకు ఫోన్ చేసింది. అతడి ఫోన్ వేరే వ్యక్తి లిఫ్ట్ చేసి మీ భర్త మంతూర్ గ్రామ శివారులో పురుగుల మందు తాగి పడి ఉన్నాడని 108లో గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్నామని తెలిపాడు. వెంటనే అతడి కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు వెళ్లారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడి భార్య సల్మాన్ బేగం ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

గొల్లపల్లిలో..

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మృతు డి భార్య, పోలీసుల వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎంకోల కుమార్ (35) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం భర్త కుమార్‌ను మ ద్యం ఎందుకు తాగుతున్నావని మందలించి తన అమ్మమ్మ ఊరైన చేగుంట మండలం అన్నాసాగర్‌కు వెళ్లింది. కుమార్ అదేరోజు సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల వారి ద్వారా సమాచారం తెలుసుకున్న భార్య వెంటనే ఇంటికి చేరుకొని చూడగా ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం పై పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కిందికి దించి పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య ఎంకోల మహంకాళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై దేవయ్య తెలిపారు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- బీఆర్ఎస్ గజ్వేల్ నియోజవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 27: సీఎంఆర్ఎఫ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి కోరారు. గురువారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 44మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో లక్షలాది మందిని ఆదుకున్నట్లు గుర్తుచేశారు. ప్రైవేట్ దవాఖానలో చికిత్స కోసం ప్రజలు బయట నుంచి అప్పులు చేసి చికిత్స చేయించుకోవాల్సి వస్తుందన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరులో గరిష్ట మొత్తాన్ని ఇచ్చేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కోత విధించడం, తక్కువ డబ్బులు మంజూరు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి సీఎంఆర్ఎఫ్ నిధులు పెంచి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు, నూనె కుమార్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు గుంటుక రాజు, చందు, చంద్రశేఖర్, స్వామి, బాపురెడ్డి, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ఏర్పాట్లు పరిశీలన

సిద్దిపేట, మార్చి 27: రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఎగ్బాల్ మినార్ వద్ద ఉన్న ఈద్గా మైదానంలో ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే పుర పాలక సంఘం ఆధ్వర్యంలో రంజాన్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ సూచించారు. ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను

రంజాన్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్

జరుపుకోవాలని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట కౌన్సిలర్లు మల్లికార్జున్, లక్ష్మణ్, సాయన్నగారి సుందర్, సాయికుమార్, నాయకులు తిరుమల్‌రెడ్డి, మోయిజ్, ఇర్షాద్ హుస్సేన్, బాబు జానీ, ఆదాబ్, అజ్జు ఉన్నారు.

చెత్త విభజనపై అవగాహన

హుస్నాబాద్‌టౌన్, మార్చి 27: పట్టణంలోని చెత్తను విభజన చేయడం, సేంద్రియ ఎరువు తయారీ కోసం వందరోజుల యాక్షన్‌ప్లాన్ తయారు చేసుకోవాలని కంపోస్ట్ అభివృద్ధి అధికారి హేమలత సూచించారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, పారిశుధ్య సిబ్బందికి చెత్తవిభజనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటివద్దనే తడి, పొడిచెత్తను వేరుచేసే విధంగా ప్రత్యేక టీంలు వెళ్లి కుటుంబాలకు సూచించాలన్నారు. తప్పకుండా చెత్తను విభజిస్తేనే సేంద్రియ ఎరువు తగినంత తయారు చేసుకునే వీలు ఉంటుందనే

మాట్లాడుతున్న హేమలత

విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు. అనంతరం డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలించి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, మేనేజర్ సంపత్, ఆర్ఐ కనకయ్య, శానిటర్ ఇన్‌స్పెక్టర్ బాలఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, బేసిల్ ఫౌండేషన్ ఉదయ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

అటానమస్ కళాశాలలపై పునర్విచారణ జరపాలి

గజ్వేల్, మార్చి 27: ఉమ్మడి మెదక్ జిల్లాలోని అటానమస్ కళాశాలలపై పునర్విచారణ జరపాలని కోరుతూ యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూజీసీకి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక కళాశాలలకు అటానమస్ గుర్తింపు ప్రకటించడం అనేక అనుమానాలకు దారి తీస్తుందని,యూజీసీ కమిషన్ న్యూఢిల్లీ వారు తక్షణమే స్పందించి ఆయా కళాశాలలపై పునర్విచారణ జరపాలని, అప్పటి వరకు కళాశాలల అటానమస్ గుర్తింపు నిలివేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రైవేట్ అటానమస్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల వద్ద ఎక్కువ ఫీజులు వసూలు చేస్తూ

యూజీసీకి ఇచ్చిన వినతిపత్రాన్ని చూపిస్తున్న యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రవి

విద్యను వ్యాపార వస్తువుగా తయారు చేస్తున్నారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని కళాశాలలు అటానమస్ పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరించడంపై యూజీసీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాలోత్ రాజేశ్‌నాయక్, సంద గణేశ్, పాల కూరి హరీశ్ పాల్గొన్నారు.

నేత్రదానం మహాదానం

నేత్రాలు సేకరిస్తున్న వైద్యులు

సిద్దిపేట టౌన్, మార్చి 27: నేత్రదానం మహాదానం అని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆత్మరాములు మాట్లాడుతూ.. అలయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ మల్లేశం భార్య అన్నపూర్ణ అనారోగ్యంతో చనిపోయిందన్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో గురువారం నేత్రాలను సేకరించి ఎల్‌వీ ప్రసాద్ కంటి దవాఖానకు పంపించామన్నారు. నేత్ర దానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. కార్యక్రమంలో అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూలుకు సహకరించాలి

- సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులా రాజనర్సు

మాట్లాడుతున్న మంజులారాజనర్సు

సిద్దిపేట, మార్చి 27: సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో వందశాతం పన్నుల వసూలుకు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు కోరారు. గురువారం సిద్దిపేట మున్సిపల్ పాలకవర్గ అత్యవసర సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగింది. వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌తో కలిసి మున్సిపాలిటీలో పన్నుల వసూళ్లపై సమీక్షించారు. పురపాలక సంఘం రెవెన్యూ సిబ్బంది ఇప్పటికే రూ. 14 కోట్ల 28 లక్షల పన్నులు వసూలు చేశారని, ఇంకా రూ.కోటి 36 లక్షలు వసూలు చేయాల్సిందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున అందరూ వసూళ్లకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ కనెక్షన్ ఉండి తాగునీరు సరఫరా జరగని వారికి పన్ను మినహాయింపు ఇవ్వాలన్నారు. పట్టణంలో పురాతన గృహాలకు ఇంటి పత్రాలు లేవని, అలాంటి వాటికి ఫ్యామిలీ మెంబర్ మరణ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా పేరు మార్పిడి చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, నాయకం లక్ష్మణ్, వినోద్, నాగరాజురెడ్డి, మల్లికార్జున్, సుందర్, వీరోబా, సతీశ్, శ్రీలతరాజు, కో ఆప్షన్ సభ్యులు మేర సత్తయ్య, సయ్యద్ పాల్గొన్నారు.

విద్యతో అసమానతలు దూరం

మాట్లాడుతున్న రిటైర్డు ప్రొఫెసర్ శివారెడ్డి

సిద్దిపేట టౌన్,మార్చి 27 : విద్యతో అసమానతలు తొలిగిపోతాయని రిటైర్డ్ ప్రొఫెసర్ శివారెడ్డి అన్నారు.సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ముగిసింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు అధికంగా నిధులు కేటాయించాలన్నారు. బీసీ కమిషన్ సభ్యురాలు బాల్‌లక్ష్మి మాట్లాడుతూ..నాణ్యమైన విద్య,వైద్యంతో అట్టగు వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రిన్సిపాల్ సునీత,వైస్ ప్రిన్సిపాల్ అయోధ్య రెడ్డి,అధ్యాపకులు గోపాలసుదర్శనం,జగదీశ్వరాచారి, హుస్సేన్,రవినాథ్,శ్రద్ధానందం, గడ్డం బాలకిషన్ పాల్గొన్నారు.

రాగుల సారయ్యకు సన్మానం

రాగుల సారయ్యను సన్మానిస్తున్న గ్రామస్తులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి27: మద్దూరు మండలం లద్నూర్‌కు చెందిన ఒగ్గు కళాకారుడు రాగుల సారయ్యకు నైజీరియా దేశం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. గ్రామానికి చెందిన పాశికంటి లక్ష్మమ్మ-రాందాసు ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగుల సారయ్యను గ్రామస్తులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పాశికంటి వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఒగ్గు కళారూపాలతో సారయ్య తన వంతు పాత్ర పోషించినట్లు గుర్తు శారు. ఒగ్గుకళకు సారయ్య వన్నె తెచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్, మాజీ ఎంపీటీసీ పుష్పా బుచ్చిరెడ్డి, ఒగ్గు కళాకారులు వెంకటమల్లు, బాలయ్య, రవి, దశరథ, కరుణాకర్, వీరన్న, సమ్మయ్య, రాజు, బాలయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసులకు మల్లన్న ఆలయ ఉద్యోగి ఫిర్యాదు

చేర్యాల, మార్చి 27: కొమురవెల్లి మల్లన్న ఆలయ ఉద్యోగి సార్ల విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.బుధవారం రాత్రి 9.30 గంటలకు ఆలయంలో విజయ్‌కుమార్ విధుల్లో ఉన్న సమయంలో ఆరెళ్ల మహేశ్, ఎక్కలదేవి వినయ్ అనే వ్యక్తులు ఇతరులతో పాటు వెనుక ద్వారం ద్వారా ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించారని తెలిపారు. దర్శనం కోసం ఆమార్గంలో ప్రవేశించవద్దని విజయ్‌కుమార్ వారికి తెలియజేయగా ఆరెళ్ల మహేశ్‌తో పాటు ఇతరులు అతనితో దుర్భాషలాడారని, సెల్‌ఫోన్‌తో కొట్టాడని, ఈ ఘటనలో విజయ్‌కుమార్ ఎడమ చేతికి గాయమైందని, దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆలయంలో విజయ్‌కుమార్ రెగ్యులర్ ఉద్యోగిగా కొనసాగుతుండగా, మహేశ్ తాత్కాలిక ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇరువురి మధ్య జరిగిన వాగ్వాదం కాస్తా పోలీస్ స్టేషన్‌కు వెళ్లడంతో ఆలయంలో ఏంజరుగుతుందని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వ దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందం

గజ్వేల్, మార్చి 27: గజ్వేల్‌లోని ప్రభుత్వ జిల్లా దవాఖానను కాయకల్ప బృందం సభ్యులు సందర్శించి గురువారం పీర్ అసెస్‌మెంట్ నిర్వహించినట్లు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు. హైదరాబాద్‌లోని గోల్కొండ ప్రభుత్వ దవాఖాన వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో వైద్యులు పద్మావతి, విజేత, ఫాతిమా, మేరీ సుష్మిత, మనోజ్ దవాఖానను సందర్శించి వార్డులు, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూం, స్వచ్ఛత నిర్వాహణ, వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. దవాఖానలో రోగులకు అందుతున్న వైద్యసేవలు, దవాఖాన నిర్వాహణపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జయశ్రీ, ఆర్ఎంవో రాము తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లోని జిల్లా దవాఖానను సందర్శించిన కాయకల్ప వైద్యబృందం

జీవన ప్రమాణ పత్రం ఇవ్వాలి

సిద్దిపేట టౌన్, మార్చి 27: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఈ నెలాఖరులోగా జీవన ప్రమాణ పత్రం సబ్ ట్రెజరీ కార్యాలయంలో సమర్పించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి కోరారు. లైఫ్ సర్టిఫికెట్లు అందించనివారికి ఏప్రిల్ పెన్షన్ నిలిపివేస్తారని చెప్పారు. ఉద్యోగులు పోస్టల్ డిజిటల్ పేమెంట్ విధానం, మీసేవ కేంద్రాల ద్వారా లేదా స్వయంగా లైఫ్ సర్టిఫికెట్ అందించవచ్చన్నారు.

జిల్లా వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌ల అరెస్టు

- ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంపై మండిపాటు
- త్వరగా విడుదల చేయాలని డిమాండ్

చేర్యాల పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

మద్దూరులో అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు

బెజ్జంకి పీఎస్‌లో మాజీ సర్పంచ్‌లు

జిల్లావ్యాప్తంగా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేయగా వారు ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, మార్చి 27

తొగుటలో మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసిన పోలీసులు

జగదేవ్‌పూర్: ముందస్తు అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు

మిరుదొడ్డిలో అరెస్టు అయిన మాజీ సర్పంచ్‌లు

కొండపాక(కుకునూరుపల్లి): కుకునూరుపల్లి పీఎస్‌లో..

నేడు పశువుల అంగడివేలం

హుస్నాబాద్‌టౌన్, మార్చి 27: హుస్నాబాద్ పశువుల అంగడి వేలం శుక్రవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ ప్రకటనలో తెలిపారు. వేలం పాటను మున్సిపల్ కార్యాలయంలో మధ్యాహ్నం 12:30 గంటలకు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈనెల 28వ తేదీ ఉదయం 10.30గంటల వరకు డిపాజిట్, దరఖాస్తుఫీజు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

పారిశ్రామిక ప్రాంతాలకు బస్సులు నడపాలి

గజ్వేల్, మార్చి 27: గజ్వేల్ నుంచి కర్కపట్ల, బండమైలారం పారిశ్రామిక ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్కుక్ మండలంలోని కర్కపట్లలో పరిశ్రమలు ఉన్నాయని, ఎర్రవల్లి మీదుగా కర్కపట్ల వరకు ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. వర్గల్‌లోని నూతన పారిశ్రామిక పార్కుతో పాటు సింగన్నగూడ, కొత్తూర్, బండమైలారం, బండతిమ్మాపూర్ పారిశ్రామిక కేంద్రాల వరకు అనుసంధానంగా బస్సులు నడపాలన్నారు. నిత్యం గజ్వేల్ నుంచి ఆయా కంపెనీల్లో పనులకు వెళ్తున్న వారికి ఇబ్బందిగా ఉందన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చేర్యాల, మార్చి 27: మండలంలోని చిట్యాల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌